క్లుప్తంగా

నీటి వనరులపై అవగాహన

దొనకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కోంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో నీటి వనరులు, గ్రామాభివృద్ధిపై శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎఫర్డ్ సంస్థ రిసోర్స్ పర్సన్ ఉమాదేవి పాల్గొని మాట్లాడారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయం, భూసారం, నీటి పారుదల, పశు పోషణ ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి చెందుతుందని ఉమాదేవి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణమూర్తి, ఎఫర్డ్ డీమ్ జెస్సీ గ్లోరీ, నాసరమ్మ, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షుద్రపూజలంటూ కలకలం

కురిచేడు: స్థానిక అట్లపల్లి రిజర్వాయరు వద్ద హిందూ శ్మశాన వాటికకు సమీపంలో క్షుద్రపూజలు చేశారంటూ శుక్రవారం ఆ దారిన పొలాలకు వెళ్లే వారు గమనించడం కలకలం రేగింది. ఈ వార్త ఆ నోటా, ఈ నోటా పడి గ్రామం అంతా వ్యాపించింది. దీంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది.

హెడ్‌కానిస్టేబుల్‌పై ఆరోపణలు అవాస్తవం

గిద్దలూరు రూరల్: ఆటోలో యువతి పట్ల ఓ హెడ్‌కానిస్టేబుల్ అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. గిద్దలూరులో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యామా శ్రీను గురువారం దసరా బందోబస్తు ముగించుకొని గిద్దలూరు నుంచి స్వగ్రామం అనంపల్లికి ఆటోలో వెళ్తున్న సమయంలో అదే ఆటోలో ఉన్న ఓ యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ వచ్చిన వార్తలపై విచారణ జరగా ఇది పూర్తిగా అవాస్తమని తేలిందని డీఎస్పీ తెలిపారు. వాస్తవ విషయాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం మంచి పరిణామం కాదని సంబంధిత అధికారి వివరణ తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆర్బీకేల్లో ఈ-క్రాప్ జాబితా ప్రదర్శన

కంభం: ఈ-క్రాప్ నమోదులు తప్పుల సవరణ కోసం ఈ నెల 29వ తేదీ వరకు అవకాశం ఉందని వ్యవసాయాధికారి స్వరూప అన్నారు. శుక్రవారం కందులాపురం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు పూర్తయిందన్నారు. 2585 మంది రైతులకు సంబంధించి 3970 ఎకరాల విస్తీర్ణంలో వరి, కంది, పత్తి, మిరప, నువ్వులు, మొక్కజొన్న పంటలకు సంబంధించి పంట నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ అర్హుల జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.

కళ్యాణ మండపానికి స్థలం కేటాయించాలి



అర్జీ ఇస్తున్న ఎంపీపీ, వైఎస్సార్ సీపీ కన్వీనర్

త్రిపురాంతకం: టీటీడీ కళ్యాణ మండపం మంజూరైనందున దానికి సంబంధించిన స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్ దినేష్‌కుమార్‌కు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి అర్జీ అందించారు. త్రిపురాంతకం స్పందన కార్యక్రమం వద్ద కలెక్టర్‌ను కలిసిని ప్రముఖులు స్థల రికార్డులు పరిశీలించి మంజూరుకు వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, పార్టీ నాయకులు నక్కా చిన్న త్రిపురారెడ్డి, సుబ్రహ్మణ్యం కలెక్టర్‌ను కలిసి అర్జీ అందజేశారు. స్థలం కేటాయింపును పరిశీలించాలని తహసీల్దార్ వి.కిరణ్‌ను ఆదేశించారు.

ఏకేయూ రిజిస్ట్రార్ హరిబాబుకు అవార్డు



అవార్డు అందుకుంటున్న ఏకేయూ రిజిస్ట్రార్ హరిబాబు

ఒంగోలు: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బి.హరిబాబు శుక్రవారం అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో జరిగిన కార్యక్రమంలో పీజీ కెమిస్ట్రీ టీచర్స్ అవార్డు –2023ని అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని గుజరాత్‌లోని కెమిస్ట్రీ టీచర్స్ అసోసియేషన్ శుక్రవారం నిర్వహించింది. హరిబాబు ఈ అవార్డును పద్మశ్రీ ప్రొఫెసర్ డాక్టర్ జీడీ యాదవ్ చేతులమీదుగా అందుకున్నారు.

సక్రమ పద్ధతిలో డ్రిప్ వాడితే మేలు

పొదిలి: రైతులు డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని సక్రమ పద్ధతిలో వాడుకోవటం ద్వారానే మేలు జరుగుతుందని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పీవీ రమణ చెప్పారు. శుక్రవారం మండలంలోని మూగచింతల, కంభాలపాడు, తలమల్ల గ్రామాల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న మిర్చి తోటలను పరిశీలించారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు కె.సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారిణి డి.సంధ్య, హెచ్‌ఈఓ ధనలక్ష్మి పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం జగనన్నకే సాధ్యం

దర్శి: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. మూడో సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. 8వ వార్డు కౌన్సిలర్ కోటేశ్వరి ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఐసీడీఎస్ ఉద్యోగులు వైద్యులు కేవీ శ్రీనివాసులు, కిరణ్మయి, స్వరాజ్యలక్ష్మి, హైందవీలు మొత్తం 520 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందించారు. 22 మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు రిఫర్ చేశారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, ఆవుల శివారెడ్డి, తాళ్లూరి బాబూరావు, గంజి వెంకటేశ్వరరెడ్డి, భవనం మురళి, కిక్కురు రమణారెడ్డి, ఏరువ బసిరెడ్డి, గోను నారాయణరెడ్డి పాల్గొన్నారు.



పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దారవీడు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందని సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలో సుంకేసుల జెడ్పీహెచ్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్లు 603 మందికి వైద్య పరీక్షలు చేయగా ఒకరికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశామని, అకస్మత్తుగా కళ్లు తిరిగి కింద పడిన గుమ్మ దిబ్బయ్యకు వెంటనే డాక్టర్ వైద్య పరీక్షలు చేయగా పక్షవాతం వచ్చినట్లు గుర్తించారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ను అధికారులు పరిశీలించారు. డాక్టర్లు ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ మురళీకృష్ణ, జీవీ రవి, మలేరియా అధికారి ఇజ్రాయిల్, పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు, స్కూల్ చైర్మన్ దుగ్గి నారారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గుర్రం ముత్యాలయ్య, ఆవుల నాగిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న పథకమని ఎంపీడీఓ తోట చందన అన్నారు. శుక్రవారం నికరంపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలించారు. గజ్జలకొండ మెడికల్ ఆఫీసర్ పి. సుమిత, వైద్యులు విష్ణు, సింధూర, రోహిత్ నాయక్ పాల్గొన్నారు.



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్టాల్ పరిశీలిస్తున్న నాయకులు



గర్భిణులను పరీక్షిస్తున్న గజ్జలకొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమిత

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

● కుటుంబ సమేతంగా హాజరైన సబ్ కలెక్టర్

త్రిపురాంతకం: శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయం, శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో సబ్ కెలెక్టర్ సేతు మాధవన్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం వచ్చిన సబ్ కలెక్టర్ సేతు మాధవన్ దంపతులు స్వామి వారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు చేశారు. పండితులు విశ్వనారాయణశాస్త్రి, ప్రసాదశర్మలు ఆశీర్వచనం అందించగా ఈఓ చెన్నకేశవరెడ్డి ప్రసాదాలు అందించారు. వీరి వెంట తహసీల్దార్ వి.కిరణ్, డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంబ, ఆర్ఐ హరి ఉన్నారు.



పూజలు చేస్తున్న సబ్ కలెక్టర్ దంపతులు

పేదలందరికీ సంక్షేమం జగనన్నకే సాధ్యం

దర్శి: పేదలందరికీ అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో అత్యవసర సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై తమ తమ గ్రామాల్లో సమస్యలు గురించి వివరించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ జాన్సన్, డీటీ రవిశంకర్, ఈఓఆర్డీ శోభన్‌బాబు పాల్గొన్నారు.

రేపు సద్భావన సదస్సు

బేస్తవారిపేట: స్థానిక సాయిబాబా మందిరం వద్ద సద్భావన సదస్సు ఈ నెల 29న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఎంఈఓ సీహెచ్ మాధవకృష్ణారావు తెలిపారు. మన సంప్రదాయం బతికితేనే మన భవిష్యత్ తరాలు సంతోషంగా జీవించడానికి అవకాశం ఉంటుందని, కుల పెద్దలతో సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల జాబితాలో సందేహాలు తెలియజేయాలి

దర్శి: ఎన్నికల జాబితాలో సందేహాలుంటే తెలియజేయాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రెంవీఎస్ లోకేశ్వరరావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. లోకేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఈసీఐ వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు తొలగింపులు, చేర్పుల్లో ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా సంబంధిత బీఎల్‌ఓలు, మండల కార్యాలయంలో డిసెంబర్ 9వ తేదీ లోపు తెలియజేయవచ్చన్నారు. 2006 మార్చి 1వ తేదీ కంటే ముందు పుట్టిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎలక్షన్ ఉపతహసీల్దార్ టి.దేవప్రసాద్, ఎలక్షన్ సీనియర్ సహాయకులు ఎం.రామారావు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లోకేశ్వరరావు

అమ్మవారి కలశం రూ.1.65 లక్షలు



కలశంతో అశోక్ దంపతులు

బేస్తవారిపేట: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసిన కలశానికి వేలం పాట నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి గుప్తా అల్లుడు విశ్వనాథుల అశోక్ రూ.1.65 లక్షలకు వేలం పాటలో కలశాన్ని దక్కించుకున్నారు. అశోక్‌కు శాలువ, పూలమాలలతో సన్మానం చేసి కలశాన్ని ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు జక్కా కుమార్, ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

రెండు కిలోల వెండి బహూకరణ

స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయపతాకం కోసం జరిగిన వేలం పాటలో రెండు కిలోల వెండిని చేయించేందుకు కటకం రామకృష్ణయ్య సతీమణి సత్యావతి పాట పడారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శాలువా, పూలమాలలతో సత్యావతిని సన్మానించారు.

సంక్షిప్తంగా

మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి



అహోబిళంలో వివరాలు తెలుపుతున్న ఏఎస్సై మునాఫ్

మార్కాపురం: జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో వివిధ కారణాలతో 2018 నుంచి ఇప్పటి వరకు మిస్సింగైన వ్యక్తులపై పోలీసులు దృష్టిసారించారు. ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ఇందులో మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్ నుంచి వెళ్లిన పోలీసు అధికారుల బృందం మన జిల్లాతోపాటు కర్నూలు జిల్లాలోని అహోబిళం, మహానంది, మంత్రాలయం, బ్రహ్మంగారిమఠం తదితర ప్రాంతాల్లో గత రెండు రోజులుగా మకాంవేసి వివరాలు సేకరిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులుంటే 80745 26525 నంబరుకు ఫోన్‌చేయాలని, ఒక బృందానికి నేతృత్వం వహిస్తున్న మార్కాపురం పట్టణ ఏఎస్సై మునాఫ్ తెలిపారు.

నేడు ఆలయాల మూసివేత

మార్కాపురం టౌన్: చంద్రగ్రహణం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని శివాలయం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాలు శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మూసివేస్తున్నట్లు ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, శివాలయం చైర్మన్ కేశవరావు తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఆలయాలు తెరుచుకోనున్నట్లు తెలిపారు.

ఎస్‌ఐకి అభినందనలు



ఎస్‌ఐకి అభినందనలు తెలుపుతున్న నాయకులు

తాళ్లూరు (ముండ్లమూరు): స్థానిక ఎస్ఐ వైవీ రమణయ్యను పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన్ను వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంకనాగార్జునరెడ్డి, సర్పంచ్ మంచాల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు గిరి, ఆవుల సుబ్బారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ముండ్లమూరును కరువు మండలంగా ప్రకటించాలి



ఎండిన పొగాకు పంటను పరిశీలిస్తున్న నాయకులు

ముండ్లమూరు: ముండ్లమూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కౌలురైతు వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు పంటా ఏడుకొండలు, వెల్లంపల్లి ఆంజనేయులు, గంగినేని సత్యం, గాలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పోలవరం, శంకరాపురం, పూరిమెట్ల, మారెళ్ల, జమ్మలమడక గ్రామాల్లో శుక్రవారం వారు పర్యటించారు. వర్షాలు లేక ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ముండ్లమూరును కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. వారి వెంట రైతులు అంజయ్య, శ్రీను, బాబు ఉన్నారు.

తెగుళ్లతో అప్రమత్తంగా ఉండాలి

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలో మిరప సాగు చేసిన రైతులు తెగుళ్లతో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని రజానగరం, తాళ్లూరు గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 924 ఎకరాల్లో మిరప సాగు చేసినట్లు పేర్కొన్నారు. మిరప సాగులో ఎకరాకు 100 బంతి, కొత్తిమీర, ఉల్లి, ఆముదం మొక్కలు నాటాలన్నారు. తద్వారా తెల్లదోమ, తామర పురుగుల నుంచి బెడద తగ్గుతుందన్నారు. తెగుళ్ల నివారణకు వేప నూనె పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట వీఏఏలు నాగరాజునాయక్, అశోక్, రైతులు ఉన్నారు.

తారు రోడ్డు క్వాలిటీ తనిఖీ



రోడ్డు క్వాలిటీని తనిఖీ చేస్తున్న ప్రకాశరావు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ సమీపంలోని తోకపల్లె-కడప హైవే నుంచి చెట్టిచర్ల, పూసలపాడు మీదుగా కోనపల్లె రోడ్డు వరకు రూ.4.83 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్డును క్వాలిటీ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఆరు చోట్ల రోడ్డు క్వాలిటీని తనిఖీ చేశారు. స్టేట్ క్వాలిటీ మానిటర్ ప్రకాశరావు, పంచాయతీరాజ్ స్పెషల్ జేఈ సుబ్బారావు పాల్గొన్నారు.

రక్తదానం చాలా ఉన్నతమైనది



రక్తదానం చేసిన ఎస్సైకి పండ్లు అందిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ నాయక్

మార్కాపురం: రక్తదానం అనేది గొప్ప సహాయమని డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులు, సిబ్బంది విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శుక్రవారం మార్కాపురం, యర్రగొండపాలెం సర్కిళ్ల పరిధిలో కూడా రక్తదానం నిర్వహిస్తున్నామని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఎస్సైలు సువర్ణ, వెంకటేశ్వర నాయక్, ట్రాఫిక్ ఎస్సై కృష్ణుడు, ఏఎస్సై శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ ఎస్సై కోటేశ్వరరావు రక్తదానం చేసి సిబ్బందిని ప్రోత్సహించారు.

పోలీసుస్టేషన్‌లో రక్తదాన శిబిరం

యర్రగొండపాలెం: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ మారుతీకృష్ణ, ఎస్ఐ జి.కోటయ్యల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాలకు చెందిన 53 మంది యువకులు రక్తదానం చేశారు.

సచివాలయ వ్యవస్థ ఆదర్శనీయం



పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: గ్రామ స్థాయిలో ప్రజల వద్దకు పాలన తీసుకునివెళ్లాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలల ప్రాజెక్టే ఈ నూతన సచివాలయ వ్యవస్థ అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చెన్నారెడ్డిపల్లిలో నూతనంగా 42.30 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పరిపాలనను వికేంద్రీకరించడానికి రాష్ట్రంలో నూతన సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ముందుగా సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం పలికారు.

సీసీ రోడ్డు ప్రారంభం

స్థానిక ఎస్సీ కాలనీలో 20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కేపీ, సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సీసీ రోడ్డు కోసం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.

ఇగ్నైట్ యంగ్ మైండ్స్

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకుగానూ తాను స్థాపించిన ఇగ్నైట్ యంగ్‌మైండ్స్ ద్వారా వెలుగులోకి వచ్చిన 9వ తరగతి విద్యార్థిని పొట్లపాటి స్పందన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు మంచిపేరును తీసుకునిరావాలని ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ కె. వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, వాటర్ డిస్పెన్సర్లు అందచేశారు. ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

విద్యుత్ సమస్య పరిష్కరించండి



చెన్నారెడ్డిపల్లిలో ఆర్‌బీకే ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

లోఓల్టేజీ సమస్యను పరిష్కరించి విద్యుత్ పర్మినెంటు హెల్పర్‌ను నియమించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని అన్నదాతలు కలిసి కోరారు. సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏఈ హనుమానాయక్‌ను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు చెన్నకేశవులు, సుజాత, ఎంపీడీఓ ఎస్. నరసింహులు, తహసీల్దార్ అబ్దుల్ హమీద్, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు, ఏడీ రమాదేవి, ఎంపీటీసీలు పార్వతీ రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, రమణారెడ్డి, వై. రామిరెడ్డి, శిఖామణి, బాలయ్య, టి. ఆంజనేయులు, రమణయ్య, సత్యనారాయణరెడ్డి, శాంతరావు, అక్బర్ అలీ, మురారీ వెంకటేశ్వర్లు, రామాంజనేయరెడ్డి, మందా కొండారెడ్డి, శేషయ్య పాల్గొన్నారు.



కలశాల్లో మట్టి పోస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు

సుస్థిర ఆదాయంపై దృష్టి పెట్టాలి

తర్లుపాడు: సంఘాల్లోని ప్రతి మహిళ సుస్థిర ఆదాయాన్ని పెంచుకునేలా దృష్టి సారించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారం చెన్నారెడ్డిపల్లిలో వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సుస్థిర జీవనోపాధుల కల్పనపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఏపీఎం పిచ్చయ్య, ఎంపీపీ భూలక్ష్మి పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు అండగా ఉండాలి

మార్కాపురం టౌన్: అమరులైన సైనికులకు తోడుగా అంతా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నా మట్టి నాదేశం అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ గిరి కుమార్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, నాయకులు ఉత్తమ్‌కుమార్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న జగనన్న

యర్రగొండపాలెం: విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీటీ ఆడిటోరియంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు పిల్లలు వెళ్లేవారు కాదని, విద్యా విధానంలో జగనన్న తీసుకొచ్చిన పెనుమార్పులతో ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని, ప్రతి పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి అన్ని వసతులు కల్పించామని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మంచి పౌష్టికాహారం అందచేస్తున్నారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఎంఈవోలు ఆంజనేయులు, మల్లానాయక్ పాల్గొన్నారు.



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

రికార్డులు సక్రమంగా తయారు చేయాలి

తాళ్లూరు (ముండ్లమూరు): ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన ఏడు రకాల రికార్డులను ఎప్పటికపుడు సక్రమంగా తయారు చేసి అందుబాటులో ఉంచుకోవాలని ఒంగోలు క్లస్టర్ ఏపీడీ వెంకటస్వామి తెలిపారు. స్థానిక ఆ సంస్థ కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ సిబ్బంది తమ పరిధిలోని అన్ని రకాల రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. పనులు పూర్తి చేసిన వెంటనే ఆడిట్‌కు సిద్ధం చేయాలన్నారు. జాబ్‌కార్డులు, సమాచార బోర్డులు అప్‌డేట్‌పై అవగాహన కల్పించారు. అనంతరం రైతులు సాగు చేసిన పండ్ల తోటలను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూలి అందేలా చూడాలన్నారు. ఎంపీడీఓ కె.యుగకీర్తి, ఏపీఓ మురళి, ఒంగోలు క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్‌వైజర్ బాలవీరకిరణ్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు ఉన్నారు.



పండ్ల తోటలు పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటస్వామి